

సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



రాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు హాజరైన భక్తులు

# కల్యాణం.. కమనీయం

- వైభవంగా సీతారామచంద్రుల కల్యాణం
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- జీడికల్ ఆలయానికి తరలివచ్చిన భక్తజనం

లింగాలఘనపురం, డిసెంబర్ 1 : మండలంలోని జీడికల్ ఆలయంలో రాములోరి కల్యాణం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. తిరు కల్యాణాన్ని తిలకించేందుకు ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా నల్లగొండ, హైదరాబాద్, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చారు. స్వామి వారి కల్యాణాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని రామ, లక్ష్మణ, హనుమ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీ పైకి చేర్చారు. మరో పల్లకీలో సీతమ్మ విగ్రహాన్ని చేర్చి, మేళతాళాలతో ఆలయం నుంచి ఆలయం బయట నిర్మించిన కల్యాణ మండపం పైకి చేర్చారు. పూజా సామగ్రిని దేవాదాయశాఖ ఆర్‌జేసీ రాంకృష్ణారెడ్డి, నల్లగొండ ఏసీ మహేంద్రకుమార్, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీపీ జయశ్రీ పేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, ఈవో శేషుభారతి, మాజీ చైర్మన్ సానికె మధు పూజా సామగ్రిని వేదికపైకి చేర్చారు. పుర్వసు నక్షత్రయుక్త కర్కాటక లగ్నంలో స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా జరిపారు. దేవాదాయ శాఖ ద్వారా పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఆ శాఖ ఆర్‌జేసీ రాంకృష్ణారావు, ఏసీ మహేంద్రకుమార్ స్వామివారికి సమర్పించారు. యాగ్నికులు గట్టు శ్రీనివాసాచార్యులు, విజయసారథి, పూజారులు భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, ఆచార్య వర్చిశ్, బుచ్చయ్య శర్మ కల్యాణాన్ని జరిపించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు పెద్ద ఎత్తున జరగుతుండడంతో భక్తులు తరలివచ్చి వేడుకలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, బోయిని రాజు, కత్తుల శ్రీపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, కూకట్ల మల్లయ్య, చౌదరపెల్లి శేఖర్, ఉప్పల మధు, చౌదరపెల్లి పూర్ణచందర్, సిబ్బంది కేకే రాములు, రాజేందర్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, మధు, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు. రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, రఘుపతి, వినయ్ బందోబస్తు నిర్వహించారు. కాగా ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి స్వామి వారికి, అర్చకులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో శుక్రవారం రాత్రి ఆమె పాల్గొ ని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో శేషుభారతి, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశ్ పాల్గొన్నారు.



స్వామివారికి పూజా సామగ్రి తీసుకొస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## వర్ధన్నపేట ఓటర్లకు కృతజ్ఞతలు

### బీఆర్‌ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్

నయీంనగర్, డిసెంబర్ 1 : తెలంగాణ శాసన సభా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటరు మహాశయులకు బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ ప్రశాంత్‌నగరలోని ఆయన నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరుగడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 80శాతంపైగా పోలింగ్ నమోదు కావడం హర్షణీయమన్నారు. పోలింగ్ సరళిని చూస్తే సుస్థిర పాలన అందించిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని, మూడో సారి కూడా ఎమ్మెల్యేగా తానే రావాలని కోరుకుని ఓటు వేసిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిగిచెర్ల కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న పీఠం అధ్యాపకులు

## ఆచార్య చిగిచెర్ల సేవలు వెలకట్టలేనివి

### గిరిజన విజ్ఞాన పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

న్యూశాయంపేట, డిసెంబర్ 1 : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జానపద కళాకారుల అభ్యున్నతికి ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని జానపద, గిరిజన విజ్ఞాన పీఠం అధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ పురస్కారాన్ని పొందిన పూర్వ శాఖాధిపతి ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డి అభినందన సభను శుక్రవారం హంటర్‌రోడ్డులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద, గిరిజన విజ్ఞాన పీఠం సెమినార్ హాల్‌లో పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులంతా కలిసి ఆచార్య చిగిచర్ల కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం గడ్డం వెంకన్న మాట్లాడుతూ జానపద గిరిజన పీఠం అభివృద్ధికి కృష్ణారెడ్డి తనవంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీఠం అధ్యాపకులు ఆచార్య భూక్యా బాబురావు, డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, డాక్టర్ బాసని సురేశ్, అబ్బు గోపాల్‌రెడ్డి, గంప సతీశ్ పాల్గొన్నారు.

## రేపు గురుధామంలో

# సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 1: ములుగు రోడ్డులోని సప్తధామం (గురుధామం)లో ఈనెల 3న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించనున్నట్లు శివానంద కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఆదివారం ఉదయం 8గంటల నుంచి శ్రీ మహా గణపతి హోమం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనే భక్తులకు పూజా ద్రవ్యాలైన ద్రవ్యాలు ఆవు, నెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, ఇతరాలను ఉచితంగా సమకూర్చడంతోపాటు అందరికీ భోజనసదుపాయం కల్పిస్తామని వివరించారు. గురుదేవులు శ్రీ శివానందమూర్తి దివ్య ఆశీస్సులతో జరిగే సామూహిక వ్రతంలో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని సూచించారు. దేశ, విదేశాల నుంచి దాదాపు వేయి మంది శివానందమూర్తి భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్తీకమాసంలో ఇలాంటి సత్యనారాయణస్వామి వ్రతాన్ని సమష్టిగా చేసుకునే అవకాశం అరుదుగా ఉంటుందని, భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రస్టీలు బండారు సాయినారాయణ, మాదారపు సదాశివుడు, రేపాల రాంచందర్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

## అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు..

మహబూబాబాద్/మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 1 : తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు తమ విలువైన ఓట్లను బీఆర్‌ఎస్‌కు వేశారని బీఆర్‌ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుంచి బీఆర్‌ఎస్ పార్టీకి అండదండలు అందించిన ప్రజలు, నా యకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మూడో సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, ప్రజలకు మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# ముగిసిన వేంకటేశ్వరస్వామి జాతర

- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- మొక్కులు చెల్లించుకున్న మహిళలు

రేగొండ, డిసెంబర్ 1 : బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టపై వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నవంబర్ 26న ప్రారంభమై, డిసెంబర్ 1న ముగిశాయి. ఐదు రోజుల పాటు జాతర వైభవంగా నిర్వహించగా, శుక్రవారం సాయంత్రం స్వామి వారి విగ్రహాలను పల్లకీ సేవపై ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు తీసుకొచ్చారు. దీంతో జాతర ఉత్సవాలు ముగిశాయి. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన హుండీలను రేగొండ పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ జాతర ఏర్పాట్లను ఆలయ మాజీ చైర్మన్ జనార్దన్, ఈవో బిళ్ల శ్రీనివాస్, సిబ్బంది రవీందర్ పర్యవేక్షించారు.



గుట్టపై నుంచి స్వామి వారిని తీసుకొస్తున్న అర్చకులు

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

గోవిందరావుపేట, డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని గోవిందరాజుల స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఉసిరి చెట్టు వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి సాయి తేజ ప్రత్యేక పూజలు చేయగా, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ సహాయ కర్త ఆకుల యుగేందర్-అనిత తల్లి ఆకుల వినోద చేతుల మీదుగా అయ్యప్ప స్వాములకు పొడి భిక్ష పెట్టించారు.



స్వాములకు పొడి భిక్ష చేస్తున్న వినోద